# నా కొడుకు ఎదుగుదలను ఓర్వలేక టార్గెట్ చేశారు

## వివాహ వేడుకల్లో నా కొడుకు అశోక్ తో అకారణంగా ఘర్షణ

### – విలేఖరిఅశోక్ విలేఖరి తల్లి అచ్చమ్మ వీరన్న పై పోలీసులకు ఫిర్యాదు



కారేపల్లి ,ఎన్ 45 న్యూస్:నా కొడుకు బోడ అశోక్ మీడియా రంగంలో ఎదుగుదలను తట్టుకోలేక ధరావత్ వీరన్న గత కొంతకాలం నుంచి టార్గెట్ చేస్తున్నాడని సాక్షి శ్రీ దినపత్రిక బోడ అశోక్ విలేఖరి తల్లి అచ్చమ్మ ఆవేదన వ్యక్తం చారు. ఈ మేరకు అశోక్. తల్లి బుధవారం వీరన్న పై పోలీసులకు ఫిర్యాదు చేశారు . అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తన కొడుకును వీరన్న పరోక్షంగా పెడుతున్న ఇబ్బందులను తట్టుకోలేక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. . తన కొడుకు అశోక్ ప్రజల సమస్యలపై కథనాలు రాస్తూ ప్రజలలో మంచి ఆదరణ లభిస్తుందని చూసి వీరన్న తట్టుకోలేక పోతున్నారని. ఈ క్రమంలో పోలంపల్లి గ్రామానికి చెందిన వివాహ ఆహ్వాన పత్రిక మేరకు ఉసిరికాయలపల్లి ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్ కు హాజరైన తన కొడుకుని అక్కడ ఆహ్వానితులు ఇస్తున్న గౌరవాన్ని చూసిన వీరన్న తట్టుకోలేక ఎలాగైనా ఏదో ఒకటి చేయాలని ఘర్షణ వాతావరణాన్ని సృష్టించిన ధరావత్ వీరన్న, కిషన్ అంతటితో ఆగకుండా ఇంటికి వచ్చి దాడి చేయడమే కాకుండా ఇష్టం వచ్చినట్లుగా తిట్టినట్లు అచ్చమ్మ ఫిర్యాదులో పేర్కొన్నారు .